( సీరియల్ కథ )

# సుడిగాలిలో......
# దీపం!



★

రచన :

* శ్రీ బుద్ధిరాజు నరసింహారావు *

( గత సంచిక తరువాయి )

అలాంటిది దీప వ్యక్తిత్వంలో ఎటువంటి ఆశా లేదు. ఆమె కళ్ళల్లో జీవితంలో ఓడిపోయినట్లు ఏదో తెలియని భావం, బ్రతకాలి కదా అని బ్రతుకుతున్నట్లు!

పాలిపోయిన ముఖం, కళ్ళపైవున్న కళ్ళద్దాలు, తెల్ల నేత చీర, రవిక, మంగళసూత్రంలేని అందమైన మెడ.

నిజంగా దీప ఒక భ్రమలో, మూఢనమ్మకాల్లో పచ్చనైన తన జీవితాన్ని సర్వనాశనానికి గురిచేస్తుందా? కాదు. అలా ఎన్నటికీ జరగకూడదు. ఆమెని తను రక్షించాలి. కాని ఎలా?

"అరే! అదేమిటలా అరుస్తున్నావు? కాంత్ నీ ఒంట్లో బాగులేదా?"

"ఆఁ! ఓహ్!" నుదురుపై మెరుస్తున్న చెమట బిందువులను తుడుచుకుంటూ రజనికాంత్ తడబడ్డాడు.

"నా విషయమేనా నువ్వాలోచిస్తున్నది?" దీప కాఫీకప్పు అతని కందిస్తూ అడిగింది.

"నీగురించా? అబ్బే నేను నీగురించెందుకు ఆలోచిస్తాను?" రజనీకాంత్ కుర్చీమీద కూర్చున్నాడు.

ఇద్దరి మధ్యా మరి మాటలు లేనట్లు కొద్దిక్షణాలా గదిలో మౌనం తాండవించింది. గదిలో నిశ్శబ్దం ఆవరించింది. ఇద్దరూ మౌనంగా కాఫీసిప్ చేస్తూ కూర్చున్నారు.

"ఏమైనా మాట్లాడు కాంత్" ఆ మౌనాన్ని భరించలేక దీప అన్నది.

"ఏం మాట్లాడమంటావు?"

"ఏమైనా సరే. నీవో హిస్టరీ టీచర్‌వి. క్లాసులో పిల్లలంతా నిన్నెంతగానో మెచ్చుకుంటూ వుంటారు. నువ్వు వారికి పాఠాలు చెప్తూ వుంటే వాళ్ళు మైమరచిపోతూ వుంటారు. హిస్టరీలో జరిగిన ఆ గత క్షణాలని, సంఘటనలని వాళ్ళు ప్రత్యక్షంగా అనుభవిస్తున్నట్లు ఫీలౌతారు. అలాంటిది నీవు కబుర్లకే లోటని నేనెలా నమ్మను?"

"స్కూల్లో విద్యార్థులు నన్ను మెచ్చుకుంటారు. నేను పాఠాలు చెప్పే విధానాన్ని అభినందిస్తారు. అది నిజమేకాని నీకు బోధపరచలేక పోతున్నాను. అంతే కదా?"

# రచయితలకు మనవి

యథాశీతిగా వచ్చే జూన్ నెల 10వ తేదీన ''కథాంజలి'' 42వ జన్మదిన సంచిక వెలువడు తుందని ప్రకటించడానికి సంతోషిస్తున్నాను. ప్రతి ప్రత్యేక సంచిక ఆకర్షణీయమైన రూపంతో మీ ముందు సాక్షాత్కరిస్తున్న సంగతి మీకు తెలియంది కాదు.

పాఠకుల హృదయాలను చూరగొనాలనే ఆకాంక్షతో ఈ జన్మదిన సంచికను సర్వాంగ సుందరంగా బయటికి తీసుకుని రాదలచాను. దీనికి సంబంధించిన పనికూడా ప్రారంభ మయింది.

నా ప్రయత్నానికి అమూల్యమయిన రచయితల ప్రోత్సాహం అవశ్యం కావలసి ఉంటుందని నేను యిక్కడ వేరె చెప్పనక్కర్లేదు. చక్కని కథలతో పాటు రాజకీయ ఆర్థిక, సాంఘిక, చారిత్రక విషయాల మీద వైజ్ఞానిక, కాంతులను ప్రసరించే వ్యాసాలను క్లుప్తంగా వ్రాసి రచయితలు 25-4-80 తేదీ లోపల అందజేయాలని మనవి. ఏ పరిస్థితులలోను ఈ వ్యాసాలు ఆచ్చులో మూడు, నాలుగు పుటలకు మించకూడదు.

జన్మదిన సంచిక పని ప్రారంభమయిందని మరొకసారి రచయితలకు మనవి చేస్తున్నాను. వెంటనే వారు తమ వ్యాసాలను పంపి, ''కంథాంజలి'' యొక్క ముందడుగుకు దోహదం చేయాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎ. ఎన్. రాఘువాచారి,
సంపాదకుడు.

ఖాళీ కప్పుని క్రింద పెడుతూ దీప అంది. నువ్వు ప్రతి విషయాన్నీ త్రిప్పి నాపైనే కేంద్రీకరిస్తావు.

''అలా ఎందుకు జరుగు తుందో నాకే తెలియదు. చివరిసారిగా నేను నీకోమాట చెప్పాలను కుంటున్నాను. రజనీకాంత్ ఖాళీకప్పుని క్రిందపెట్టాడు. అప్రయత్నంగానే ఇద్దరి కళ్ళూ కలుసుకున్నాయి. అతని కళ్ళల్లో భావం చూసిన దీపికి పెద్ద షాక్‌లా తగిలింది.

''చెప్పు కాంత్ !''

''దీపా! నువ్వీకాలం యువతివైయుండి నీచుట్టూ పురాతనకాలం ఆచారాలూ, మూఢ నమ్మకాలూ ఎందు కల్లుకున్నావు? నువ్వా పురాతన తెరలను తొలగించ లేవా?''

''ఎలా తొలగించను కాంత్. ఎలా తొలగించను? ఆ తెరతొలగిస్తే ఒకరి చావు తప్పదు!''

''అదుగో మళ్ళీ అదే మూఢ నమ్మకం! అందులో నీ తప్పేమీ లేదు దీపా. తప్పంతా మాయ ఫకీర్లదీ, మన సభ్యతా సంస్కృతిని మోస పరచే సాధువులదీ, పండితులదీ. వారి కారణంగానే నీ జీవితం ఇలా మోడు బారి పోయింది. పండంటి నీ బ్రతుకు నరకంగా మారింది. నిన్ను మూఢ నమ్మకాలతో భయపెట్టి నిన్ను ముక్కలు ముక్కలు చేసారు. చూడు దీపా ఇప్పటికైనా ఏమీ మించి పోలేదు. నన్ను నీతోడుగా అంగీకరించు. నీ పురాతన ఆచారాలనీ, మూఢనమ్మకాలని ఓ పీడ కలగా మరచిపోయేలా చేస్తాను. నీ మెడలో తాళికట్టి నీ బ్రతుకును నందనవనంగా తీర్చి దిద్దుతాను.'' రజనీ కాంత్ ఆవేశంగా అన్నాడు.

''వద్దు, వద్దుకాంత్ అలా అనకు. నువ్వు ఆది పురాతన ఆచారాలని, మూఢ నమ్మకాలని త్రుంచి వేయగలవు. కాని ప్రత్యక్షంగా అనుభవించిన దాన్ని నేనెన్నడూ మరువలేను. నన్ను బలవంతం చేయకు. నేనంత సౌభాగ్య రాలిని కాదు.''

''తప్పు నీది కాదని నేను దృఢంగా చెప్పున్నాను. నీ ఈ పరివర్తనకి కారణం ఆ సాధు'' రజనీకాంత్ కోపంగా ఇంకేదో అనబోయాడు.

కాని అతని మాట త్రుంచి వేస్తూ దీప అంది, ''కాంత్! నా దురదృష్టానికి ఇంకొకరిని దోషి అని లాభమేమిటి?''

"దురదృష్టమా హుం! నువ్విలా అనుకునే సరిపెట్టు కుంటూ వుండు. అలా వెళ్ళి ఓ సారి అద్దంలో నిన్ను నువ్వు చూసుకో, ఎలా తయారయ్యావో లోతుకు పోతున్న కళ్ళూ, నుదురుపై పడుతున్న ఆ వక్ర రేఖలు, వాడిపోయిన ముఖం వీటన్నిటికీనీ అదృష్టాన్ని దోషి అనమంటావా? ఎప్పటికీ కాదు. దీపా మానవుడు తన భవిష్యత్తుకు తనే నిర్మాత, చేతులు ముడుచుకు కూర్చుంటే జీవితంలో ఏది సాధించ లేవు!"

"ఇంక మిగిలిందేమిటి కాంత్? రాతలో వున్న ఊపిరి కాస్తా పూర్తి చేయాలి అంతేకదా?"

వుండబట్టలేక రజనీకాంత్ కుర్చీమీంచి లేచి గదిలో పచార్లు చేయసాగాడు.

దీప మొండి వాదనతో అతని మెదడు వేడెక్కి పోతోంది. హృదయం వెర్రి ఆవేశానికి గురవ్వుతున్నా ఎలాగో నిగ్రహం పరచుకుంటూ, "చూడు దీపా నీమీద నాకెటువంటి కోపమూ లేదు, కసీలేదు. కోపమంతా మన ధర్మాన్ని ఆధారంగా తీసుకుని కపట నాటకాలతో మనుషులని దోచుకుంటూ, వారిని మూఢనమ్మకాలతో భయపెడ్తున్న పెద్ద భవిష్యవేత్తలుగా, మహాత్ములుగా చలామణీ అవుతున్న వ్యక్తులమీద!"

"ఆవేశానికి గురికాకు కాంత్, నా బాధని నువ్వర్థం చేసుకోలేవు. ఎందుకంటె నువ్వు పురుషుడవు నేను స్త్రీని!"

"అది ఆత్మవంచన! నిన్ను నువ్వు కించ పరచు కుంటున్నావు. సరే నేను నీకు ఉపన్యాస మియ్యడం లేదు. ఓ శుభకాంక్షునిగా నీకు నచ్చజెప్పాను మరి నీ ఇష్టం చివరిసారిగా నన్నంగీకరించ మంటున్నాను."

"అది ఎన్నటికీ జరగనిది."

"కావాలంటే చేయగలవు. కాని నిజమైన విషయ మేమిటంటే నేనంటే నీకు ఇష్టమే లేదు. వస్తాను."

రజనీకాంత్ కోపంగా అని వెనక్కి తిరిగి త్వర త్వరగా అడుగ లేసుకుంటూ బయటకు వెళ్ళి పోయాడు.

అతని వ్యంగ్యానికి దీప కళ్ళల్లో గిర్రున తిరిగిన కన్నీరుని అతను చూడనే లేదు.

* * *

అర్థరాత్రి దాటింది.


# తెలుగు ఆంగ్లభాషా బోధిని

3 నెలల్లో ఇంగ్లీషు చదవనూ, వ్రాయనూ, మాట్లాడనూ నేర్చుకొన వచ్చును వెల రూ. 13-00.

మ్యాజిక్ బుక్: మ్యాజిక్ అను మాయా జాలం, తంత్రజాలం, ఆశ్చర్యపడగల ఎన్నో విధముల ట్రిక్కులు, సులభముగా నేర్చుకొన వచ్చును వెల రూ. 6-00.

కుట్టుపని స్వబోధిని: రకరకాల దుస్తులు స్వయంగా కత్తిరించడానికి, కుట్టడానికి నేర్చుకొన వచ్చును వెల రూ. 7-50.

వర్తక రహస్యములు: స్నో, అగరవత్తులు, హేరాయిల్, అత్తరు, బిస్కతులు, పళ్లపొడి, సువాసన ద్రవ్యాలు, ఎన్నో రకాల వస్తువులు తయారుచేయు రహస్యాలు వున్నాయి. వెల రూ 8-50.

మళయాల మంత్ర రహస్యములు: తేలు మంత్రం, బాలగ్రహ దోషం, సకల బాధలూ తొలగించు మంత్రాలు వ్రాయబడింది. వెల రూ. 7-00

అనుభవ వైద్య బ్రహ్మరహస్యం: ఇందు భస్మములు, మాత్రలు, చూర్ణములు, లేహ్యములు, కషాయములు, ఇతరుల సహాయము లేకనే మందులు తయారు చేసుకొనవచ్చును వెల రూ. 10-00.

కొక్కోకము: అసలు ప్రాచీన కళాశాస్త్రం బొమ్మలతో వెల రూ 6-00.

**Sri Devi Book Depot. (k)**
12, Saravana Mudali Street,
MADRAS-600 001.

బయట వాతావరణం భయంకరంగా వుంది. పెద్ద తుఫాను చెలరేగినట్టు హోరుమని గాలీవానా.

గదిలో కిటికీ తలుపులన్నీ వేసి వున్నాయి. వెలుగుతున్న నైట్ బల్బు వెల్తురులో గదంతా మసక మసకగా వుంది.

దీప పరుపుపై పడుకుంది. బయట వాతావరణంలాగే ఆమె హృదయంలో కూడా తుఫాను చెలరేగుతోంది. ఎంత ప్రయత్నించినా నిదుర రావడం లేదు.

రజనీకాంత్ అన్నమాట గుర్తుకి వచ్చి ఆమె హృదయాన్ని ముక్కలు ముక్కలు చేస్తోంది, నిజమైన విషయమేమిటంటే నేనంటే నీకు ఇష్టమే లేదు.

"అబ్బ వద్దు కాంథ్ అంత మాట అనకు నీ కోరిక నేను తీర్చలేను నేను అసమర్థురాల్ని. నేనలా చేస్తే జీవితాంతం నన్ను నేనే క్షమించలేను. ఇక ఆ బాధ నేనసలు తట్టుకోలేను కాంథ్ నీకెలా చెప్పను? ఇప్పటికీ సంఘం ఎంతగా మారినా ఎంత ఆధునికంగా రూపొందినా స్త్రీ పురుషుని సమానంగా కాలేకపోయింది. ఉదాహరణకు నన్నే తీసుకో. నా జీవితాన్ని చుట్టివేసిన సమస్యకు పరిష్కారమే లేదు. నా జీవితాన్ని అలుముకున్నది అసత్యాలని, మూఢ నమ్మకాలని నిరూపించాలంటే మరో నిండు జీవితాన్ని బలి చేయాలి నువ్వేందుకు సిద్ధంగా వున్నావు. కాని నా కారణంగా అందమైన నీ జీవితం నాశనం కావడం నాకిష్టంలేదు. ఏం చెయ్యను కాంథ్ నేనో దౌర్భాగ్యురాల్ని నాలాంటి వారికి మార్గమేమిటి?"

మెదడులో ఎన్నో పిచ్చి ఆలోచనలు నృత్యం చేస్తున్నాయి. ఎంత ప్రయత్నించినా ఆ ఆలోచనలను దూరం చేయలేక, కునుకురాక సతమతమౌతోంది.

ఎంతసేపటికో అలా ఆలోచిస్తూ నిదుర పోయింది. కాని గత చరిత్ర చిత్రాలు స్వప్నంగా మారి ఆమెని బాధ పెట్ట సాగాయి.

* * *

"దీపా!"

"ఆం!" జోరుగా అంది.

"ఏం చేస్తున్నావు?"

"చదువుకుంటున్నాను"

"ఎప్పుడు చూసినా చదువు చదువు. ఇంట్లో పని చేయాలంటే చాలు పుస్తకాలు తెరువని కూర్చుంటావు. నీ చదువుకూలా క్రిందకి దిగిరావే!" అమ్మ బిగ్గరగా అరచింది.

మేడ మీద కూర్చుని చదువుకుంటోంది.

చాపమీద ఎన్నో పుస్తకాలు పరచి వున్నాయి. ఎంత ప్రయత్నించినా ఆమె చేస్తున్న లెక్క కుదరడం లేదు. లెక్కను చేస్తూచేస్తూ విసిగిపోయింది. ఆరోజే ఆమె తండ్రితో అంది, "నాన్నా నాకు లెక్కలు సరిగ్గారావు ఓ ప్రేవేటు మాష్టర్ని పెట్టండి."

పోస్ట్‌మాన్ చంద్రయ్య కొద్ది క్షణాలు అదోలా కూతురి వైపు చూసాడు.

ఆయన మొదటి భార్య సీతాలు ఇది పుట్టగానే ఆవిడ మరణించింది. చంద్రయ్య సీతాలుని అమితంగా ప్రేమించేవాడు. కాని దురదృష్టం వల్ల ఆమె మృతి చెందింది. దీప జాతకం తయారు చేసిన సిద్ధాంతి, ఆమె పుట్టిన నక్షత్రం మంచిది కాదని అందుకే తల్లి మరణించిందని చెప్పాడు. దాంతో చంద్రయ్య హృదయంలో అసహ్యం తలెత్తింది. సీతాలు మరణించడానికి కారణం దీప అని అతను అంతులేని కసితో భగ్గుమన్నాడు. ఇరుగూపొరుగుకి భయపడి ఇంట్లో వుంచుకున్నాడే గాని లేకపోతే ఏనాడో ఎక్కడో ఒంటరిగా వదలి వచ్చేవాడు. అయినా చిన్ననాటి నుండీ దీపపై అత్యాచారాలు జరగ సాగినాయి.

రోజులు గడిచి పోయాయి. రానురాను చంద్రయ్య హృదయంలో సీతాలు రూపం కూడా చెరసాగింది. అందుకే వున్న బంధువులు ఆయనకి మరో సంబంధం తెస్తె కాదనలేదు. ఆయన రత్తమ్మని వివాహమాడాడు.

తండ్రి మౌనాన్ని చూసి దీప మళ్ళా ప్రశ్నించింది, "నాన్నా! కాంథ్‌కి చదువు చెప్పడానికి వచ్చిన మాష్టరుగారు అన్నారుకూడా. మీరాయనకి చెప్తే నాకు చదువు చెప్తానని."

చంద్రయ్యకి చదువు చెప్పించడం అసలిష్టం లేదు లోలోన ఏదో కసి కాని ఇరుగూ పొరుగూ వాళ్ళు దీపని వెంటేసుకొచ్చారు. ముఖ్యంగా రజనీకాంథ్ తండ్రి శ్రీకాంథ్ ఆయినకి గట్టిగా చెప్పాడు. శ్రీకాంథ్ ఆయనకి దూర బంధువే కాకుండా ఆ వూర్లో పేరు

ప్రతిష్ఠలున్న వ్యక్తి అందుకే ఆయనంటే చంద్రయ్యకి భయం భక్తి వున్నాయి. ఆయన ఆధునిక ఆలోచనలతో పాటు స్త్రీ విద్యని ఆమోదించేవారు.

"ఏం నాన్నా! మాష్టరుగారితో మాట్లాడతారా?"

దీప ప్రశ్నవిని చంద్రయ్య ఉలిక్కి పడ్డాడు.

"హుం! లెక్కలు రావు, నువ్వు మనస్ఫూర్తిగా చేస్తేనే కదా లెక్కలు కుదిరేవి."

"అయితే నాన్నా! మీరే తీరిక చూసుకుని నాకు కాస్త చెప్పి పెట్టండి."

"అహా! ఎంత మంచి మాట! అసలే ఛచ్చీ చెడీ పోస్టాఫీసు పని పూర్తి చేసి ఏ రాత్రికో వస్తాను. తర్వాత నీ పోరుపెట్టుకుని కూర్చోమంటావా పో బయటకు మళ్ళా నన్ను విసిగించావంటే నీచర్మం వొలుస్తాను!"

తండ్రి మాటలకి జడుసుకున్నది అరోజెలాగైనా ఆ లెక్కలు పూర్తి చేద్దామని కూర్చుంది. కాని అమ్మ?

త్వరత్వరగా పుస్తకాలు సద్దుకుని మెట్లు దిగి క్రిందకు వచ్చింది, "ఏమిటమ్మా?"

"ఆ చీపురుకట్ట తీసుకెళ్ళి తుడుపులు పూర్తి చేయి. తర్వాత అంట్లన్నీ తోమి, వంటపని త్వరగా కానీ ఒంటి గంటకల్లా నేనో పని మీద పోవాలి!"

"సరేనమ్మా!" అని బల్లపై పుస్తకాలు పెట్టి చీపురు తీసింది.

ఆమె చిన్నారి మెదడులో ఎన్నో అంతుతేలని ప్రశ్నలు! ఈ రోజుకూడా ఆమెక్కడికో పనిమీద వెళ్తోంది. వారానికి రెండు సార్లయినా అమ్మఏదో పని మీద వెల్తుంది. ఇంతకీ ఎక్కడికి? ఏమో తెలియదు. నాన్నగారు నెలకి సరిపడేంత సామాన్లు తెచ్చి ఇంట్లో పెడతారు. అలాంటిది అమ్మకి బయటేం పనుంటుంది?

దీపకి ఎంత ఆలోచించినా అంతు పట్టడం లేదు.

నాన్నగారు లెక్కలు చేయకపోతే చర్మం వొలిచెస్తానంటారు. ఇంట అమ్మ ఎప్పుడూ పుస్తకాలు పెట్టుకుని కూర్చుంటానని కొబ్బడుతోంది. నేనేం చేసేది? అబ్బ నాన్నగారు కోపం అసలు భరించలేను. నాన్నగారు ఆ లావుపాటి వైరు పట్టుకుని కొడ్తూ వుంటే నిజంగా ప్రాణం పోతుంది! అమ్మ నవ్వుతూ చూస్తుంది కాని నన్ను ఆదెబ్బల నుండి రక్షించదు, అమ్మ అప్పుడు నన్ను ఆదుకుంటే ఎంత బాగుండును కాని అమ్మ అలా చెయ్యదు అసలు నేనున్నా లేకపోయినా ఆమెకి ఒక్కటే. నాన్నగారు అమ్మ ముందు బెదురు బెదురుగా వుంటారు. ఆమె తలచుకుంటే నన్ను రక్షించ గలదు. కాని రక్షించే బదులు ఇంకా కొట్టమని నాన్నగార్కి చెప్తుంది.

ఆ పరిస్తితులలో నాకెంతో ఏడుపొస్తుంది. కాంత్ ని ఎంతో ముద్దు చేస్తుంది. తనే స్వయంగా అతనికి పాఠాలు



సురేష్ ప్రొడక్షన్స

"కక్ష"లో

మురళీమోహన్,

జయచిత్ర.

చెప్పడానికున్నాడు. నేనింటిలో ఇంత చాకిరీ చేస్తున్నా సంతోషం లేదు.

* * *

"అరే...దీపా...దామ్మాదా...బాబూ...చూడరా ఎవరొచ్చారో..." రజనీకాంథ్ తల్లి శాంతమ్మ పిలచింది.

"వస్తున్నానమ్మా!" గదిలో నుండి వచ్చిన ఆస్వరం కాంథ్ ది.

కొద్దిక్షణాల తర్వాత పన్నెండు పదమూడేళ్ళ రజనీకాంథ్ ఆ గదిలోకి వచ్చాడు ఓహో దీప వచ్చిందే!

"ఏం చేస్తున్నావు కాంతు?"

"కథలు పత్రిక చదువుతున్నాను."

"కథలు బాగున్నాయా?"

"ఓ...చక్కగా వున్నాయి."

రజనీకాంతు దీప కెదురుగా కూర్చున్నాడు.

శాంతమ్మ లేస్తూ "మీరిద్దరూ కబుర్లు చెప్పకోండి అంతలో మీ ఇద్దరికీ వడ్డిస్తాను."

"వద్దుపిన్నీ నే నిప్పుడే భోంచేసి వచ్చాను." దీప అదోలా అంది.

దీప ప్రవర్తనకి శాంతమ్మ ఆశ్చర్యపోతూ ఆమె దగ్గరగా వచ్చి, అదేమమ్మా అలా వున్నావేం ఒంట్లో బాగు లేదా? నాకునిజం చెప్పమ్మా బంగారు తల్లివి కదూ! అంది.

"ఏం లేదు పిన్నీ ఏం లేదు." అటూండగానే ఆమె కంఠం బొంగురు పోయింది.

(సశేషం)

ఎల్లప్పుడూ......
టి. ఎన్. హెచ్. వారి
♦ సైనిక్స్ ♦ ఆర్. ఓ.
కలర్ బనిన్లనే
ఉపయోగించండి.

ఆంధ్రా మరియు ఒరిస్సా ఏజెంట్లు:—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.

# పాపమా? శాపమా?

రచయిత్రి: శ్రీమతి పి మాణిక్యం.

(గతసంచిక తరువాయి)

"నేను సమాజం దృష్టిలో ఆగర్భ శ్రీమంతురాల్నె! ఉప్పు, పులుసు తింటున్న నాకూ కోరికలు కలుగుతాయ్, అవి అలాగే ఈ క్షణం వరకు మిగిలిపోయాయి లలితా! మిగిలిపోయాయి!! డబ్బుతోనే సర్వ సౌఖ్యాలూ వున్నాయన్న భ్రమకొద్ది - ఈ నరకంలో యిరికి, శారీరకమైన కోరికలతో కాలిపోతూ-జీవచ్ఛవంలా వున్న నేను ఏమని ఎవరితో చెప్పను? మా వారికి పేరుకే భార్యను. రాత్రిళ్ళు-మా ప్రక్కకి దూరం. మరో సుందరాంగితో ఆయన గదిలో కులుకుతూ వుంటె - పిచ్చెక్కి నిద్రమాత్రలు మ్రింగి నాగదిలో నిశ్శబ్ద నిశీధంలోకి జారిపోతా! ఎదురు తిరగలేను నా దారి వెదుక్కోలేను."

అంటూ అప్రయత్నంగా తన బాధను వెళ్ళగ్రక్కింది వాణి.

పూర్తిగా విన్న లలితకు-భూమ్యాకాశాలు ఏకమై భయంకరమైన ప్రళయం ఏర్పడిందా అన్నట్లనిపించింది. ఇంత బాధను-ఇన్నాళ్ళూ ఎలా తనలో దాచుకోగలిగిందా? అన్న ప్రశ్నకి కుస్తీ పడుతూవుంది.

మరలా వాణి ప్రారంభించింది, కన్నీళ్ళను పయ్యెదలో తుడుచుకుంటూ—

"ఏనాటికైనా-భర్తగా తన అమరాగాన్ని